మినీ మహానాడు ఏర్పాట్లను టీడీపీ నాయకులు పరిశీలన

విశాలాంధ్ర-యస్.రాయవరం : ఈనెల 22 తేదీన జరిగే పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి మినీ మహానాడు ఏర్పాట్లను టిడిపి నాయకులు పరిశీలించారు. సోమవారం సాయంత్రం అడ్డరోడ్డు సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో జరుగుతున్న పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు .సిఐలు కుమార్ స్వామి ,ఎల్.రామకృష్ణ వచ్చి బందోబస్తు సంబంధించిన విషయాలు, సభ వేదిక స్థలం, పార్కింగ్ స్థలం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, గుర్రం రామకృష్ణ, కొప్పిశెట్టి బుజ్జి, అల్లు నరసింహమూర్తి, చిక్కాల శ్రీనివాసరావు, గింజల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

లాటరైట్ తవ్వకాలకు వ్యతిరేకం : సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి

విశాలాంధ్ర-అనకాపల్లి : సిపిఐ బృందం సరుగుడు ప్రాంతంలో సిరిపురంలో లాటరైట్ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని మరియు డంపింగ్ యార్డ్ నీ సందర్శించింది. జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రాము నాయుడు మాట్లాడుతూ లేటరైట్ తవ్వకాలు సిపిఐ వ్యతిరేకిస్తుంది అన్నారు. లాటరైట్ మైనింగ్ కారణంగా చుట్టుపక్కల ప్రాంతాలు నాశనం అవుతాయని, పర్యావరణం దెబ్బతింటుందని, తవ్వకాలు వలన నీటి వనరులు కలుషితమవుతాయని అన్నారు. పరిసర ప్రాంతాలను భూములన్ని వ్యవసాయానికి ఉపయోగపడే పరిస్థితి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. అడవిని నమ్ముకుని బతుకుతున్న గిరిజనులు లాటరైట్ తవ్వకాలు తీవ్రమైన ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అనుమతులు రద్దుచేసి లేటరైట్ తవ్వకాలను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలిపల్లి వెంకటరమణ, జి. గురుబాబు, డి క్రాంతి, నాతవరం మండల కార్యదర్శి ఏ చిన్నయ్య నాయుడు, పావడ సత్తిబాబు, ఎరటా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులు సంతృప్తిచెందేలా పిర్యాదులకు పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్ : అర్జీదారులు సంతృప్తిచెందేలా వారి పిర్యాదులకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, ఎస్.డి.సి. సుబ్బలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పిర్యాదుల సత్వర పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీచేసారు. అనంతరం పెండింగ్ అర్జీలపై శాఖల వారీగా జిల్లా కలెక్టరు సమీక్ష నిర్వహించారు. పెండింగు అర్జీలనన్నింటిని వెంటనే పరిష్కరించాలని, వచ్చే వారానికి అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి అర్జీదారునితో మాట్లాడాలని, ప్రతి అర్జీకి ఎండార్సుమెంటు ఇచ్చి విషయాన్ని వారికి అర్థమయ్యేవిధంగా తెలియజేయాలని తెలిపారు. పిర్యాదుల పరిష్కారంపై తీసుకున్న చర్యలు అర్జీదారులకు సంతృప్తికలిగించే విధంగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకులో జరిగిన అవినీతిపై విచారణ చేయాలి

ఎర్రం శెట్టి పాపారావు

విశాలాంధ్ర-అనకాపల్లి : విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి ఆరోపణపై విచారణ చేపట్టాలని జనసేన నాయకులు రెల్లి హక్కుల పోరాట సమితి నాయకులు ఎర్రం శెట్టి పాపారావు స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు.జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో సుమారు గత ప్రభుత్వంలో 300 కోట్లు అవినీతి జరిగిందని దీనిపై విచారణ చేపట్టాలని అనకాపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైదారావు ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేశారని అయినా ఎటువంటి విచారణ జరగకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై 51ఎంక్వయిరీ జరిగి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలన్నప్పటికీ జిల్లా కలెక్టర్ దానిపై ఎటువంటి స్పందన చూపకపోవడం రైతులు ఆందోళన గురవుతున్నారని ఆయన అన్నారు. అవినీతిపై విచారణ చేపట్టాలని ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కూడా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని ఫిర్యాదుపై ఇప్పటికీ విచారణ చేయకపోవడం విచారకరమని ఆయన అన్నారు. వెంటనే గత ప్రభుత్వం నుండి పనిచేస్తున్న సీఈఓని తప్పించి కొత్త సీఈఓ ని వేసి ఈ అవినీతి ఆరోపణపై విచారణ జరిపించాలని కోరారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

విశాలాంధ్ర-వి.మాడుగుల : నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. సోమవారం మాడుగుల మండలం ఘాట్ రోడ్డులో మినీ మహానాడు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు సంక్షేమమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందన్నారు. బీసీలు, మైనార్టీలకు టీడీపీ పెద్ద పీట వేస్తుందన్నారు. చిన్న ప్రతి హామీని కచ్చితంగా అమలు వేస్తుందని చెప్పారు. సంక్షేమానికి, అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాసేవే పరమావధిగా భావించిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య

విశాలాంధ్ర-మునగపాక: ప్రజాసేవే పరమావధిగా భావించిన మహొన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు.ఈ మేరకు మండలంలోని గవర్ల అనకాపల్లి గ్రామంలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య 15వ ఏటనే అంటరానితనం నేరం అంటూ దళిత ఉద్యమానికి నాంది పలికారు అన్నారు. దళితులు సహపంక్తి భోజనంలో కూర్చోవడం నిషేధం అంటూ శాసించిన అగ్రవర్ణాల వారిని ఎండగట్టారన్నారు. సుందరయ్య నడిపిన ప్రజా ఉద్యమం దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది అన్నారు. ఆయన సంతానం కనకుండా దేశంలోని ప్రజలే తన కుటుంబం గా భావించారని తెలిపారు. అట్టడుగు వర్గాల ప్రజలే పరమావధిగా తన తుది శ్వాస విడిచే వరకు ఉద్యమ నిర్మాణం కోసం దేశమంతా తిరిగారని చెప్పారు. తన పేరు చివరలో రెడ్డి అనే పేరును కూడా తొలగించుకొని సాధారణ జీవితం గడిపిన ఉన్నత వ్యక్తి సుందరయ్య అని తెలియజేశారు. ఆయన పోరాటపటిమ మను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆళ్ళ మహేశ్వరరావు, ఆడారి రామలక్ష్మి, మళ్ల సత్యనారాయణ, ప్రసాదు, దొడ్డి తేజ, ఆళ్ళ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : ప్రజా పోరాట యోధులు పుచ్చలపల్లి సుందరయ్య అని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఉప్పాడ సత్యవతి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక శ్రీ దుర్గామాంబ ముఠా కళాసి కార్యాలయంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకురాలు ఉప్పాడ సత్యవతి ముఖ్యఅతిథిగా పాల్గొని సుందరయ్య చిత్ర పతానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు.పేద ప్రజలకు కొన్ని వందల ఎకరాల భూములను ఆయన సొంత ఆస్తి పంచిపెట్టిన మహానుభావుడన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం తూ.చా తప్పకుండా పాటించిన మహానుభావుడని, రెడ్డి కులములో పుట్టినప్పటికిని రెడ్డి అనే పదము వద్దు అని సుందరయ్య అని పిలవండి అని చెప్పిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్యన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గామాంబ ముఠా కళాసి సంఘం అధ్యక్షుడు బర్ల రమణ,బంగారు నాయుడు, అప్పారావు, ముఠా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



అన్నదాత... తొందరపడు

'భూ' వివరాల నమోదుకు ఒక్కరోజే గడువు

విశాలాంధ్ర-కే కోటపాడు : త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 'అన్నదాత సుఖీభవ' పథకం లబ్ధిదారులైన రైతుల వివరాలను ప్రస్తుతం వ్యవసాయ శాఖ సిబ్బంది చురుకుగా నమోదు చేస్తున్నారు. ఈనెల 20వ తేదీ వరకు గడువు విధించడంతో గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు ప్రతి రైతుకు సమాచారాన్ని అందిస్తున్నారు. ప్రతి రైతు వారి భూమి రికార్డులతో పాటు రైస్ కార్డు, ఆధార్, బ్యాంకు పాస్ పుస్తకం తప్పనిసరిగా అందజేయవలసి ఉంది. పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం 6వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం 14 వేల సాయాన్ని కూటమి ప్రభుత్వం మూడు విడతలుగా అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. మొదటి దఫా సాయాన్ని ఈ ఖరీఫ్ సీజనకు ముందే అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కే కోటపాడు మండలంలో సుమారు 14 వేల మంది రైతులు ఉన్నారు. ఇందులో అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులు ఎంతమందో ఇప్పటివరకు స్పష్టత లేదు. మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాల నుండి ఇప్పటివరకు 42% వివరాలు అందాయని స్థానిక వ్యవసాయాధికారి సోమశేఖర్ తెలిపారు. వ్యవసాయ శాఖ సిబ్బంది అర్హత గల రైతులకు స్వయంగా ఫోన్ల ద్వారా సమాచారం తెలిపినా అందుబాటులో అనేక మంది రైతులు లేరు. ఇందుకు ప్రధాన కారణం కొందరు భూ యజమానులు పట్టణాల్లో ఉండటం, మరి కొంతమంది రైతులు ఇతర ప్రాంతాలకు కూలి పనులు నిమిత్తం వలసలు వెళ్లడంతో నమోదు ప్రక్రియ మందకొడిగా సాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం గడువు పొడిగించాలని దూరప్రాంత రైతులు కోరుతున్నారు.

బైక్‌పై దొంగ నోట్ల సంచి...!

పోలీస్ స్టేషన్లో అప్పగించిన టీచర్

విశాలాంధ్ర-నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ కొత్త వీధిలో నివాసం ఉంటూ కొత్తకోటలో ప్రభుత్వ టీచరుగా పనిచేస్తున్న సాంబశివ అనే ప్రభుత్వ ఉద్యోగి సోమవారం దొంగ నోట్లతో ఉన్న సంచిని నర్సీపట్నం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. సోమవారం ఉదయం టీచర్ సాంబశివ తన భార్యను ఊరు పంపించడం కోసం బైక్‌పై నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు తీసుకువచ్చారు. బస్సు ఎక్కించి తిరిగి వెళ్ళే సమయానికి బైక్‌పై ఒక సంచి ఉంది. అందులో పాత జీన్ ప్యాంటు, ఒక షర్ట్‌తో పాటు రెండు కొత్త 500 రూపాయలు నోట్ల కట్టలు ఉన్నాయి. కంగారుపడిన టీచర్ 100కు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. వారు ఇచ్చిన సూచన మేరకు నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో నోట్ల కట్టలతో ఉన్న సంచిని అప్పగించారు. ఇవి అమెజాన్ చిల్డ్రన్ బ్యాంక్ నుంచి రప్పించినట్టుగా కనిపిస్తున్నాయి. వెయ్యి రూపాయలు అసలు నోట్లు చెల్లిస్తే పదివేల రూపాయలు 500 నోట్ల కట్లను పంపిస్తున్నారు. ఒక్కోసారి ఈ నకిలీ 500 రూపాయల నోట్ల కట్టలకు ఆఫర్స్ కూడా పెడుతున్నారు. 250 రూపాయలు చెల్లించినా పదివేల రూపాయల నకిలీ 500 రూపాయలు నోట్లు సరఫరా చేస్తున్నారు. ఒకప్పుడు మిషన్లు పెట్టి దొంగ నోట్లు ప్రింటింగ్ చేసి చలామణి చేసేవారు. ఇప్పుడు అమెజాన్ దొంగ నోట్ల చలామణి చేసే వ్యక్తులకు ఒక వరంగా మారింది. చిల్డ్రన్ బ్యాంక్ పేరుతో కార్పొరేట్ దిగ్గజ కంపెనీ అమెజాన్ ద్వారా పంపిణీ అవుతున్న 500 రూపాయల నోట్ల కట్ల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు. కొద్ది రోజుల క్రితమే నర్సీపట్నం పోలీస్ స్టేషన్ లో రైస్ పుల్లింగ్ కేసులో 10 లక్షల రూపాయల అమెజాన్ చిల్లర బ్యాంకు నోట్లు పట్టు పడడం జరిగింది. ఇటీవల నర్సీపట్నం దుకాణాల వద్ద కూడా ఈ నకిలీ 500 రూపాయలు నోట్లు వెలుగు చూశాయి. అసలు, నకిలీ నోట్లకు తేడా తెలియని చిరు వ్యాపారులు ఈ 500 రూపాయిల నోట్లు తీసుకొని మోసపోయిన సంఘటనలు జరిగాయి.

ముత్యాలంపాలెంలో జనసేన కార్యకర్త దారుణ హత్య!

- పరవాడ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన

విశాలాంధ్ర-పరవాడ : అనకాపల్లి జిల్లా పరవాడ పోలీస్ స్టేషన్ పరిధి ముత్యాలంపాలెంలో ఆదివారం రాత్రి జనసేన కార్యకర్త దారుణ హత్యకు గురయ్యాడు. హత్యకు పాల్పడినవారిని ఉరి తీయాలంటూ మృతుని బంధువులు పరవాడ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. ముత్యాలమ్మపాలెంలో మైలపల్లి బంగారురాజు జనసేన పార్టీలో సూపర్ యాక్టివ్‌గా ఉన్నాడు. గతంలో అతడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండేవాడు. సాధారణ ఎన్నికలకు ముందు జనసేన పార్టీలోకి చేరి గ్రామంలో ఆ పార్టీకి అత్యధిక సభ్యత్వ నమోదుకు కృషి చేశాడు. దీంతో రాజకీయంగా విభేదాలు తలెత్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి టార్గెట్ అయ్యాడు. కేవలం రూ.15వేలు అప్పు కారణంగా గ్రామానికి చెందిన చేపల ఎర్రయ్యతో ఆదివారం రాత్రి స్వల్ప ఘర్షణ జరిగినట్లు తెలిసింది. అప్పు చెల్లించమన్న పాపానికి బంగార్రాజు హత్యకు గురయ్యాడు. చేపల ఎర్రయ్య అతని అనుచరులు ఐదుగురితో కలిసి మైలపల్లి బంగార్రాజును కత్తులతో పొడిచి హత్య చేశాడని హతుని బంధువులు సోమవారం ఉదయం పరవాడ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రాస్తారోకో నిర్వహించి హంతకులను ఉరితీయాలంటూ డిమాండ్ చేశారు. గ్రామంలో జరిగిన తొలి రాజకీయ హత్యగా దీన్ని చెబుతున్నారు. ఈ మేరకు పరవాడ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

పంచాయతీపై ఉన్న కోర్టు కేసును త్వరగా పరిష్కరించాలి

-పిజిఆర్ఎస్ లో అప్పారాయుడు గ్రామస్తుల వినతిపత్రం
-కోర్టు కేసుతో నిధుల్లేక ఆగిన పంచాయతీ అభివృద్ధి

విశాలాంధ్ర-రాంబిల్లి : తమ గ్రామ పంచాయతీపై రాజకీయ దురుద్దేశ్యంతో కోర్టులో వేసిన కేసు వలన గత 4 సంవత్సరాలుగా 15వ ఆర్థిక సంఘం నిధులు రాక పంచాయతీ నిర్వహణ కష్టంగా ఉన్నందున త్వరగా కోర్టు కేసును పరిష్కరించి, తమ గ్రామ అభివృద్ధికి సహకరించాలంటూ అప్పారాయుడు పాలెం గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం పి.జె.ఆర్.ఎస్.లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆ వినతిపత్రంలో 2020వరకు తమ గ్రామమైన అప్పారాయుడుపాలెం పంచదార్ల పరిధిలో ఉండేదని, అప్పుడు ఏర్పాటు చేసిన గ్రామసభలో పంచదార్ల పంచాయతీ నుంచి విభజించి, అప్పారాయుడుపాలెం, భోగాపురం గ్రామాలను అప్పారాయుడుపాలెం పంచాయతీగా విభజించుటకు 2019లో గ్రామ సభలో తీర్మానం చేశారన్నారు.విభజనపై అభ్యంతరాలు తెలియజేయుటకు 10 రోజులు పాటూ ఇచ్చిన వ్యవధిలో ఎటువంటి అభ్యంతరాలు రాకపోవడంతో పంచదార్ల నుంచి అప్పారాయుడుపాలెం గ్రామాన్ని విభజించి, అప్పారాయుడు పాలెం, భోగాపురం గ్రామలను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేస్తున్నట్లు జి ఓ విడుదల చేసారని, అయితే అప్పుడు పంచాయతీ ఎన్నికలు దగ్గరపడు తుండంతో పంచదార్ల గ్రామ నుంచి అప్పారాయుడుపాలాన్ని విభజించడం ఇష్టం లేని కొంతమంది రాజకీయ దురుద్దేశ్యంతో హైకోర్టులో కేసు వేశారు. దీంతో పంచదార్ల, అప్పారాయుడుపాలెం పంచాయతీకి ఎన్నికలు జరగకపోవడం వలన గత నాలుగు సంవత్సరాల నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు రాకపోవడంతో అప్పారాయుడుపాలెం పంచాయతీ నిర్వహణ చాలా ఇబ్బంది కరంగా మారిందని వార్షికంగా వచ్చే ఇంటి పన్నుల రూపంలో వచ్చే పంచాయతీకి వచ్చే డబ్బులు పారిశుద్ధ్య కార్మికుల జీతాలకు కూడా సరిపోవడం లేదని, గ్రామ నిర్వహణలో త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలులాంటి అనేక పనులకు ఇబ్బందికరంగా మారిందని,కోర్టు కేసు త్వరగా పరిష్కరించకపోతే పంచాయతీ ఎన్నికల్లో మరలా అప్పారాయుడుపాలెం పంచాయతీకి ఎన్నికలు జరగక అభివృద్ధి కుంటుపడనున్నందున తమ వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, పంచాయతీపై ఏర్పడ్డ సమస్య పరిష్కరించి, అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు.

పకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర -సబ్బవరం : ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మండల ప్రకృతి వ్యవసాయం ఇన్చార్జి సి.హెచ్. సత్యవతి అన్నారు. మండలంలోని మల్లునాయుడుపాలెం గ్రామ సచివాలయం ఆవరణలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు వ్యవసాయ సిబ్బంది సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బోను దేవుడమ్మ గంగునాయుడు పాల్గొన్నారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025-26 లో చేయబోయే సర్వే ఛాంపియన్ రైతులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రకృతి వ్యవసాయం ఇన్చార్జ్ సిహెచ్ సత్యవతి మాట్లాడుతూ నవధాన్యాలు ప్రీ మాన్ సూన్ ట్రైనింగు 30 రకాల విత్తనాలు ఎకరాకి 12 కేజీలు చొప్పున ఒక కిట్టు రూ.1250 ఇస్తారన్నారు. అదే విధంగా గంటలలో ఎకరాకి రెండు కేజీలు చొప్పున 200 రూపాయలు కి విత్తనాలు తయారు చేసి ఈ విత్తనాలు వేయడం వలన నేలలో కార్బన్ శాతం పెరుగుతుందని నేలకు పోషకాలు జీవ వైవిధ్యం, నీటి నిల్వల సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ప్రధాన పంటలో దిగుబడి పెరుగుతుందని, అలాగే చీడ పీడలు- తెగుళ్ళ తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని, అలాగే ఓ పంటలో వాతావరణ వైపరీత్యాలను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని వ్యవసాయ సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సిహెచ్ త్రిమూర్తులు,విఏఏ పి. హేమలత, ఎస్ రవి,పకృతి వ్యవసాయ సిబ్బంది వై.లక్ష్మి,సిహెచ్. సత్యవతి,ఎల్. శాంతి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

సముద్రంలో ఇద్దరు యువకులు గల్లంతు

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని పెంటకోట సముద్రంలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. సముద్రంలో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ వీరి ఆచూకీ లభ్యం కాలేదు. పాయకరావుపేట సిఐ జి.అప్పన్న అందించిన వివరాల ప్రకారం పట్టణంలోని పాత హరిజనవాడకు చెందిన గంపల తరీష్(17), తన సమీప బంధువు పిల్లి అభిలాష్ (19)లు సుమారు 20 మంది బంధువులతో కలిసి పెంటకోట సముద్ర స్నానానికి వెళ్లారు. స్నానం చేస్తుండగా సముద్రంలో అభిలాష్ కాలుజారి పడిపోయాడు. అభిలాష్ ను రక్షించేందుకు తరిష్ వెళ్లి ఇద్దరు సముద్రంలో కొట్టుకుపోయారు. మెరైన్ సిబ్బంది సముద్రంలో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ వీరి ఆచూకీ లభ్యం కాలేదు. తరిష్ ఇంటర్మీడియట్ చదువుతుండగా, అభిలాష్ హైదరాబాదులో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. వీరంతా పాయకరావుపేట లోని ఒక శుభకార్యంలో పాల్గొని అక్కడి నుంచి పెంటకోట సముద్ర స్థానానికి వెళ్లారు. సమాచారం తెలుసుకున్న బంధువులు ఆర్త నాదాలతో పెంటకోట సముద్ర తీరం నిండిపోయింది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సముద్రంలో గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు చేస్తున్నట్లు సిఐ అప్పన్న తెలిపారు.

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 50వ రోజు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-పాయకరావుపేట : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గత 50 రోజులుగా మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. సోమవారం యతిరాజ్యం సాయిబాబా 80వ జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యతిరాజ్యం అమ్మాజీ, ఈశ్వర్ ప్రసాద్, పద్మ, డాక్టర్ ప్రశాంతి, ప్రవల్లిక, సంస్థ చైర్మన్ బాలేపల్లి చినబాబు, ప్రెసిడెంట్ టెక్కలి వెంకట రామకృష్ణ, కో చైర్మన్ కొత్తపల్లి చిట్టిబాబు, వైస్ ప్రెసిడెంట్ కరుటూరు లక్ష్మీనారాయణ, సెక్రెటరీ మొల్లేటి నారాయణమూర్తి, వెలుగుల అర్జున్ రావు, నల్లల చలపతిరావు, కోనేటి కృష్ణ, కర్రి వీరబాబు, నానాజీ, గెడ్డం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట : రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చింతలపు ప్రదీప్ అన్నారు. మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపు ప్రదీప్ మాట్లాడుతూ తనకు చెందిన 25 ఎకరాల భూమిని ప్రకృతి వ్యవసాయం చేయడానికి ఇస్తూ, పెట్టుబడి కూడా తానే ఇస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఉత్తమ రైతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రాజు, పెరుమాళ్ళ గణపతి, మందపాటి శ్రీనివాస రాజు, గంగిరెడ్డి బంగారమ్మ, గొర్ల నూకరాజు, వీరబాబు, జోగారావు, దేవి, పద్మ, చందన, వీరమణి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో చాంబర్ ప్రారంభం

విశాలాంధ్ర-చీడికాడ : మండలకేంద్రంలోని ఎంపీడీవో చాంబర్‌ను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలన్నారు ఎంపీడిఓ హేమ సుందర్ మాట్లాడుతూ ఎంపీడీవో చాంబర్ సమావేశం హాల్ ఎంపీపీ చాంబర్ మరమ్మతులకు మండల పరిషత్ నిధులు 15 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. ఈనిధులతో ముందుగా ఎండిఓ ఛాంబర్ పనులు పూర్తి చేయడం జరిగింది అన్నారు మిగతా రెండు కూడా త్వరలో పనులు పూర్తి చేస్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరచా జయమ్మ మండల పంచాయతీ విస్తరణ అధికారి కామేశ్వరరావు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో తిరంగా ర్యాలీ : హాజరైన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల మండలం ఘాట్ రోడ్డులో సోమవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు జాతీయ జెండాలను పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన నేపథ్యంలో మన సైనికులను అభినందిస్తూ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. భారతదేశ శక్తి సామర్థ్యాలు ప్రపంచానికి తెలిశాయన్నారు.

మినీ మహానాడు విజయవంతం చేయాలి



విశాలాంధ్ర-పాయకరావుపేట : ఈనెల 22వ తేదీన అడ్డురోడ్డులో జరిగే మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు కోరారు. అలాగే కడపలో జరిగే మహానాడు ను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, బొంది కాశీ విశ్వనాథ్, యాళ్ల వరహాల బాబు, వంకా వెంకటరమణ, మజ్జూరి నారాయణరావు, జూరెడ్డి ప్రసాద్, మల్లపురెడ్డి రమాకుమారి, కట్టా శ్రీను, గంపల చినరాజు, చిరుకూరి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
అనకాపల్లి
మంగళవారం 20, మే 2025

పోలీస్ వెరిఫికేషన్ పేరుతో కార్మికులను వేధించడం తగదు: సిఐటియు

విశాలాంధ్ర - పరవాడ: కాంట్రాక్ట్ కార్మికులపై పోలీస్ వెరిఫికేషన్ పేరుతో (క్యారెక్టర్ సర్టిఫికెట్ తీసుకురావాలని నిబంధన పెట్టడం) ఎన్టీపీసీ యాజమాన్యం వేదింపులకు దిగడం సరికాదని, ఈ నిబంధనను వెంటనే తొలగించాలని ఎన్టీపీసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎన్టీపీసీ మెయిన్ గేట్ ఎదుట కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ ఒక ప్రైవేట్ మార్వాడి కంపెనీ కంటే ఘోరంగా ఎన్టీపీసీ యాజమాన్యం కార్మికులను వేధిస్తోందని ఆరోపించారు. ఎన్టీపీసీలో ఇప్పటివరకు వైద్య పరీక్షల పేరుతోనే కార్మికులను వేధించే వారని, ఇది కొనసాగుతూ ఉండగానే క్యారెక్టర్ సర్టిఫికేట్‌ను పోలీస్ స్టేషన్ నుండి తీసుకురావాలని నిబంధన పెట్టడం అత్యంత దుర్మార్గం అన్నారు. 20 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఇప్పుడు పోలీస్ క్యారెక్టర్ సర్టిఫికెట్ ఇవ్వాలని నిబంధన పెట్టడం అన్యాయమన్నారు. ఈ నిబంధనలను యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వి.పి నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.గోవిందరాజు, రమణ, శ్రీను, రామారావు తదితరులు పాల్గొన్నారు.

బత్తుల తాతయ్యబాబును కలిసిన పెంటకోట విజయ్

విశాలాంధ్ర - మునగపాక: మునగపాక మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన పెంటకోట విజయ్ సోమవారం అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబుని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉండగా మండల పార్టీ అధ్యక్షులుగా కావడం చాలా గొప్ప విషయం అనీ ఎటువంటి గ్రూపులు,గొడవలు లేకుండా అందరినీ కలుపుకొని,ఐకమత్యంతో పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని,కార్యకర్తల కష్ట నష్టాలలో తోడుగా నిలబడాలని సూచించారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ ను జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతయ్యబాబు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఆడారి జానకి,రాష్ట్ర తెలుగు మహిళ కార్య నిర్వాహక కార్యదర్శి కడియం అనురాధ,జిల్లా తెలుగు మహిళ కార్యదర్శి రేబాక మాలతి,నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి కాండ్రేగుల శంకర్,నియోజకవర్గం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎన్.వి.ఆర్ నాయుడు,మునగపాక గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ,మాజీ వైస్ ఎంపీపీ ఉల్లింగుల గోవిందు తదితరులు పాల్గొన్నారు.

యాదవ సామాజిక భవనానికి స్థలాన్ని కేటాయించాలి

- తిరుపతిలో చైర్మన్ నర్సింగయాదవ్‌ను కలిసిన 'దూళి'

విశాలాంధ్ర - రాంబిల్లి: జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో యాదవుల సామాజిక భవనానికి స్థలాన్ని కేటాయించేలా ప్రభుత్వ పెద్దలకు తెలియపరచలాంటూ సోమవారం రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ గొల్ల నరసింహయాదవ్ కు రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రంపై స్పందించిన నర్సింహాయాదవ్ సంభందిత మంత్రులతో, ఎమ్మెల్యేతో మాట్లాడి భవన నిర్మాణానికి స్థలాన్ని ఇప్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హరిపురం పాల సంఘం ప్రెసిడెంట్ ధూళి అప్పా రావు, తెలుగు యువత సభ్యులు పరమేష్,గణేష్ పాల్గొన్నారు.

పుచ్చలపల్లికి ఘన నివాళి

విశాలాంధ్ర-పరవాడ : పుచ్చలపల్లి సుందరయ్య ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు తెలిపారు. మార్క్సిస్ట్ పార్టీ ఉద్యమ నిర్మాత సుందరయ్య 40వ వర్థంతిని పరవాడ ఊర చెరువులో ఉపాధి హామీ కార్మికుల మధ్య సోమవారం ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కష్టజీవుల కోసం నిరంతరం పోరాడి తన జీవితాన్నే ప్రజలకు అంకితం చేసిన కమ్యూనిస్టు గాంధీగా పుచ్చలపల్లి గుర్తింపు పొందారన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సుందరయ్య ఆశయ సాధన కోసం ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గనిశెట్టి సత్యనారాయణ, రమణమ్మ, పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని తాళ్లపాలెం శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం సందర్భముగా సోమవారం బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జగన్ మాట్లాడుతూ పుస్తక పఠనంతో పాటు దస్తూరిపై దృష్టి పెట్టాలని ఒక వాక్యం పది సార్లు రాస్తే మరిచిపోయే అవకాశం లేదని చెప్పారు. విద్యార్థులకు నీతి కథలు బోధించారు అదేవిధంగా నీతి కథలు చదివించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

22న శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి

విశాలాంధ్ర -మునగపాక: మేజర్ పంచాయతీ మునగపాకలో గల సంతబయలు అభయాంజనేయ ఆలయం వద్ద ఈనెల 22వ తేదీన శ్రీ అభయాంజనేయ స్వామి జయంతిని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కాండ్రేగుల మణికంఠ తెలిపారు.గురువారం ఉదయం 6 గంటల నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, లక్ష తులసి పత్రి పూజ నిర్వహిస్తామన్నారు.అదే రోజు మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రాజాం వై జంక్షన్లో సీసీ కెమెరాలు పునరుద్ధరించరూ.....

ఎస్ఐకి వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త ఆకుల

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: వాణిజ్య కేంద్రమైన అనకాపల్లికి ఎర్రవాయి ప్రాంతం ముఖ ద్వారమైన రాజాం వై జంక్షన్‌లో గత సంవత్సర కాలంగా సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దొంగల పని మరింత సులువు అయింది. గత కొన్ని నెలలుగా మండలంలోని అనేక ప్రాంతాలలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు పునరుద్ధరించాలని సామాజిక కార్యకర్త ఆకుల ఫౌండేషన్ అధినేత ఆకుల నాగేశ్వరరావు స్థానిక ఎస్సై శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.